# ఆకాశానికి నిచ్చెన

'ఇదిగోనండీ కాంతమ్మగారూ! ఏమండీ!' అని పిల్చింది కాంతమ్మ తన యింటి ఆవరణలో నిల్చుని.

'వస్తున్నానండీ' అని ఎదురింటిలోనుంచి కాంతమ్మ బయటికి చక్కా వచ్చి 'ఎందుకూ' అని అడిగింది.

'ఇలా ఒకసారి వస్తారూ' అన్నది కాంతమ్మగారు ఏదో ఘనకార్యం వున్నట్లు. సరేనని కాంతమ్మ, కాంతమ్మగారి యింటిలోకి వచ్చింది 'ఎందుకండీ' అంటూ.

'ఆఁ ఏమీ లేదమ్మా. నిన్న మావారు యీ చీరెను కొనుక్కొచ్చారు. బావుందేమో అడుగుదామనీ...' అంటూ తన చేతిలోని క్రొత్తచీరెను కాంతమ్మ చేతిలో పెట్టింది. కాంతమ్మ ఆ చీరెను అట్టే అందుకుని పరీక్షించ సాగింది. గళ్ళచీర. చక్కని జరీ అంచు సూర్యరశ్మికి మిలమిలా మెరిసిపోతూ కాంతమ్మని ఎంతో ఆకర్షించింది.

'ఎలా ఉందండీ!'

'చాలా బావుందండీ. ఎంత!' అని అడిగింది కాంతమ్మ చాలా ముచ్చట పడుతూ.

'ఆఁ ఎంతండీ. నలభయఅయిదు'

కాంతమ్మ వులుక్కుపడి కాంతమ్మగారి ముఖంవయిపు తేరి చూడసాగింది. అంతకుముందు గ్రహించలేదుగాని యిప్పుడర్థమయింది అసలు సంగతి. తనను అవమానించటానికే పనిగా పిలిచి ఆచీర చూపించింది. తమకు అంత డబ్బుపెట్టి చీర కొనే తాహతు లేదు. ఆ విషయం కాంతమ్మగారికి తెలుసు. అందుచేతనే అంత దర్పంగా పలికింది నలభయిఅయిదు అని 'మీరేం కొంటారమ్మా అంతడబ్బుపెట్టి. అవి మాలాంటి వాళ్ళకే చెల్లుతాయి' అనే అర్థం గోచరించింది.

'సరేనండీ. వస్తున్నాను.' అని మాత్రం చెప్పి యింటికి వచ్చేసింది కాంతమ్మ. తప్పక తనను అవమానించటానికే అలా చేసి వుంటుంది. లేకపోతే ఆమే తన యింటికి వచ్చి చూపించకూడదా? తనను పిలిచి గొప్పలు చెప్పుకోవటం ఎందుకు?

కాంతమ్మ వూహించింది కేవలం అబద్ధం కాదు. కాంతమ్మగారు నిజంగా కొంచం గర్వంగల మనిషి. డబ్బున్న స్త్రీ. ఆ విడయితే డబ్భయి రూపాయలు పెట్టే అయినా కొంటుంది చీర. కాని కాంతమ్మ ఎలా కొనుక్కోగలదు?

ఆరోజు గోవిందరావు యింటికి వచ్చేటప్పటికి కాంతమ్మ చిన్నబోయి కూర్చుంది. 'ఏం? అలాగున్నావ్' అని అడిగాడతను.

కాంతమ్మ జవాబివ్వలేదు.

గోవిందరావు వుసూరుమంటూ కూలబడి 'చెప్పు కాంతా' అన్నాడు. కాంతమ్మ అసలు సంగతి చెప్పేసింది. గోవిందరావు మాట్లాడలేక పోయాడు. నలభయిఅయిదు రూపాయలంటే తనకో ఘనం. అంత డబ్బు పెట్టి చీర కొనితేవాలా!

'ఏమంటారు?'

ఏమంటాడు?

'అది కాదు కాంతా! అంత డబ్బుపెట్టి మనం ఎలా కొనుక్కోగలం. వాళ్ళకేం? వాళ్లు ఎన్నయినా కొనుక్కుంటారు! మనం వారితో పంతాలు పెట్టుకుంటే ఎలా చెప్పు' అని నచ్చచెప్ప జూచాడు.

కాంతమ్మ ముఖం ముడుచుకు పోయింది. తను ఎటువంటి సమాధానం అయితే వూహించుకుందో అటువంటి సమాధానమే వచ్చింది. అయితే భర్త స్వభావం తెలుసుకున్నదవటంచేత కోపం వహించకుండా బ్రతిమిలాటానికి నిశ్చయించుకున్నది.

'ఏమండీ తేరా?'

గోవిందరావుకు కొంచం కోపం వచ్చింది. ఏమిటి మంకుపట్టు? తమ సంగతి కాంతకు తెలిసే అలా అంటుంటే తనింకా ఏమనాలి?

'అది కాదండీ! ఒక్కమాటంటాను.


మెరిల్
చాలామంచి
డ్రైబ్యాటరీ రేడియో।

బుష్
బ్రిటన్స్ బెష్టుకరెంటు &
డ్రైబ్యాటరీ రేడియో।

డ్రైబ్యాటరీలు।
నారాయణ్ రేడియో స్టోర్సు
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, బెజవాడ 2.

ఎవరెడీ బ్యాటరీలు నమ్మకమైనవి ఎల్లప్పుడును దొరకును.





మీరు నాకు చీరకొనిపెట్టి ఎన్నాళ్ళయిందంటారు?'

అతను వూహించుకుంటున్నాడు నిజమే. రెండేళ్ళవచ్చు.

'ఇన్నాళ్ళనుంచీ మిమ్మల్ని అడగలేదు. ఇదొక్కటే నేకోరేది. ఏమండీ' శాంతమ్మ ఎంతో జాలిగా అడుగుతూంది.

గోవిందరావు మెత్తబడ సాగాడు. 'అది మరో స్త్రీకి అసూయ కలగటం సహజం. శాంతమ్మకూడ స్త్రీయే. మంచి చీరెలు కట్టుకోవాలని, చక్కగా అలంకరించుకోవాలని ఆమెకూ కోరికలుంటాయి. అటువంటప్పుడు ఆమె కోరిక నెరవేర్చకుండా ఉండటం తప్పనుకున్నాడు గోవిందరావు.

'సరే. నీయిష్టం'

శాంతమ్మ ఎగిరి గంతేసింది. తన భర్త సంతోషం అతనిలో లేదు. అయినా తన కోసం నవ్వు తెచ్చుకుంటూ 'ఏం! బావుందా?' అని అడిగాడు.

శాంతమ్మకు భర్తను చూస్తే జాలి వేసింది. తను అనవసంగా అతనికి బాధ కలిగించానేమో అనుకున్నది.

'ఏమండీ అలా వున్నారు?'

'ఏం! ఎలా వున్నాను'

# శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు

కాదు శాంతా! వాళ్లు వ్యాపారులు మనం వుద్యోగులం. వారితో ఎలా సరితూగగలం చెప్పు' అన్నాడు.

'నిజమే. కాని అడక్కుడక్క అడిగాను. కాంతమ్మగారు అంతలా ఆ చీరెను చూపిస్తుంటే ముచ్చటేసిందండీ'

శాంతమ్మ మాటలకు అతని హృదయం పూర్తిగా కరిగిపోయింది. నిజంగా పాపం ఆమె చాల కాలంనుచీ ఎటువంటి కోరికా కోరలేదు తోటి స్త్రీ అలంకరణ చూస్తే యింత సులభంగా అంగీకరిస్తాడనుకోలేదు. నలభయిఅయిదు రూపాయిల చీర తన జీవితంలో ఎప్పుడూ ధరించలేదు. ఆ చీరెతో తనువుంటే ఎంత అందంగా వుంటుందో వూహించుకో సాగింది.

భోజనం చేసిం తర్వాత గోవిందరావు పెట్టెలో డబ్బు లెక్క చూశాడు. నలభయి ఎనిమిది రూపాయలున్నాయి, తను ఆరునెలలనుంచీ కూడబెట్టిన సొమ్ము. తను చాలా సార్లు యిలా కూడబెట్టటం ఏదో కారణం చేత ఖర్చయి పోతూవుండటం జరుగుతూంది.

'శాంతా! పోనీ యీ డబ్బుపెట్టి రెండు చీరెలు కొనుక్కోకూడదూ' అన్నాడు అంత డబ్బుపెట్టి ఒకేచీర కొనటానికి ప్రాణంఒప్పక.

శాంతమ్మకు యీమాట పూర్తిగా నచ్చలేదు. ఆమె వీనుల్లో యింకా కాంతమ్మగారి మాటలు ప్రతిధ్వనిస్తున్నాయి. తను అటువంటి చీర కొనుక్కుని ఆవిడకు చూపిస్తే కాని తన ఆవేశం చల్లారదు.

'నా కటువంటి చీరే కావాలండీ' అన్నది. గోవిందరావు నిట్టూర్చి సరే అన్నాడు. అతను వెళ్లేటప్పుడు శాంతమ్మ, కాంతమ్మగారి చీర ఎటువంటిదో అన్ని వివరాలు చెప్పింది. గోవిందరావు వెళ్ళిపోయాడు.

శాంతమ్మకు భర్తమీద చాలా ప్రేమ పుట్టుకు వచ్చింది. అతనిలో యింత మంచితనం దాగుని వున్నదని కలలోకూడా అనుకోలేదు. తను మొదట అతన్ని చీర విషయం కోరినప్పుడు ఆశలేకనే అడిగింది. అయినా అతి విచిత్రంగా తన కోరిక నెరవేరింది.

మరో అరగంట గడిచేటప్పటికి గోవిందరావు చేతిలోని పొట్లంతో యింటికి వచ్చాడు. శాంతమ్మ గబుక్కున అది లాక్కుని విప్పింది. చీర నిగనిగలాడుతూంది. అచ్చం. అదే చీర, సంతోషంగా భర్త ముఖంలోకి చూసింది. తనలో వున్న

శాంతమ్మ ఏమీ మాట్లాడలేక పోయింది అంత డబ్బుపెట్టి చీరకొంటే తనకూ బాధగానే వుంది యిప్పుడు. అయినా తను

(46-వ పేజీ చూడండి)

వైబ్రా
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రా మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.
రు 2-8-0
KL
కృష్ణా లేబరేటరీ
బెజవాడ

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో; రాజమండ్రి

సైకిళ్ళు కొనండి

కొత్త సైకిళ్లను టోకు ధరలకు వాయిదాల పద్ధతిమీదకొనండి. అన్నీ కొత్త సరుకులు. 1952 ఏప్రిల్ 30 లోగా మీ ఆర్డరు యిచ్చి ఈ అపూర్వావకాశమును వినియోగించుకొనండి సైకిళ్లు ఈ తుది తగ్గింపు అవకాశమును పోగొట్టుకొనవద్దు. మొదట 25% చెల్లించి మిగతా సొమ్ము అయిదు నెలసరి వాయిదాలలో చెల్లించవలెను.

| | | |
|---|---|---|
| హిండ్ | సైకిల్ | ...రు. 155/- |
| ఇంగ్లిష్ | ,, | ...రు. 185/- |
| ఫిలిప్సు | ,, | ...రు. 235/- |
| హెర్క్యులెస్ | ,, | ...రు 245/- |
| బి. ఎస్. ఏ. | ,, | ...రు. 258/- |
| రాలీ | ,, | ...రు. 365/- |

మీకు కావలసిన సైకిలుకు వెంటనే ఆర్డరివ్వండి. మీ పూర్తి అడ్రెసు, దగ్గిర రైల్వే స్టేషన్ వ్రాయండి. కొత్త డన్‌లప్ టైర్లు ట్యూబులతో కొత్త సరుకులు గ్యారంటీ యివ్వబడినవి షరతుల ప్రకారం వేగంగా డెలివరీ ఇవ్వబడుచు, రైల్వే రశీదులు పంపబడుచున్నవి.

MIDLAND
TRADING Co. Ltd.,
P. Box 16605, Calcutta 4.

ప్రతులకు - మాతృసేవ కార్యాలయం 25-ఏ తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

**ధనుస్సు:**— సినిమా మాసపత్రిక. సంపాదకుడు— మాగాపు రామన్. విడి ప్రతి 10 అణాలు, కార్యాలయం మద్రాసు 17.

**అంబిలి అమ్మవన్ :**—(మళయాళంలో 'చందమామ' పత్రిక) వెల 6 అణాలు. కంట్రోలింగ్ ఎడిటర్—చక్రపాణి. కార్యాలయం - బి. ఎన్. కె. ప్రెస్, మద్రాసు 24.

**చాందోబా :**— (మరాఠీలో 'చందమామ' పత్రిక) వెల 6 అణాలు.

**వ్యాసావళి :**— (రెండవ భాగం) రచయిత - కొడాలి లక్ష్మీనారాయణ బి. ఏ, ప్రచురణ : ఇతిహాస పరిశోధక మాల, మోపఱ్ఱు. వెల - 1 రూ. ప్రతులకు- కొడాలి లక్ష్మీనారాయణగారు, మోపఱ్ఱు (రేపల్లె తాలూకా)




**అంజలి :**— పద్యకావ్యం. రచయిత—బలభద్రపాత్రుని వేంకటసుబ్బయ్య. ప్రతులకు – (1) బి. కృష్ణారావు, టీచరు గవర్నమెంటు హైస్కూలు, దామష్షహా, హైదరాబాదు (దక్కన్) (2) దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్సు, (3) వెంకటేశ్వర బుక్ డిపో, చిత్రా టాకీసు లేన్, సికింద్రాబాదు. (దక్కన్)

**ఆనందం :**—(ప్రథమ సంచిక) కులాసాకథల పత్రిక. ప్రకాశకురాలు—శ్రీమతి రత్నం యలమర్తి, సంపాదకుడు—రామమోహనరావు యలమర్తి వెల అణాలు 4. వివరాలకు—ఆనందం, కంభంవారి సత్రంవీధి, రాజమండ్రి.

**'నందన'లో మీ జీవితఫలితాలు :**—రచన ప్రొఫెసరు శర్మ ఎన్. ఎస్. పి; ప్రచురణ పద్మిని పబ్లిషర్సు 1/27 హైరోడ్డు, మద్రాసు 14 వెల 0–5–0.

**చంద్రజ్యోతి:**—(తెలుగు-ఇంగ్లీషు వారపత్రిక) సంపాదకుడు ఎ. వి. రమణరావు. వెల 4 అణాలు. కార్యాలయం— రాజమండ్రి.

**అంజలి :**—(ఉగాది సంచిక) సంపాదకుడు ఎం ఇ. ఎస్. గోపాల్. వెల 8 అణాలు కార్యాలయం 103 ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

**వెండితెర :**—(ఉగాది సంచిక) సంపాదకులు వైద్యుల శ్రీనివాసరావు: గోపరాజు రామారావు గార్లు. వెల 8 అణాలు. కార్యాలయం, గాంధీనగరం, విజయవాడ—2. ★

## ఆకాశానికి నిచ్చెన

(23-వ పేజీ తరువాయి)

చీర కొనిం తర్వాత బాధపడినా అది కొనుక్కోకుండా వుంటే యింకా అమితంగా వ్యథపడేది.

'కోపం వచ్చిందా మీకు?' పిచ్చిగానే అడిగింది ప్రశ్నను.

'ఎందుకూ?' గోవిందరావు నవ్వాడు.

'సరేలే. కోపం ఎందుకు? ఎప్పుడూ కొంటామా ఏమిటి?' అన్నాడు మళ్లీ. కాంతమ్మ తృప్తిపడింది.

ఆ సాయంత్రం కాంతమ్మ ఆ చీరెను తీసుకుని కొంతిమ్మగారి యింటికి వెళ్లింది. 'కూర్చోండి' అన్నది ఆమె.

'కాంతమ్మ కూర్చుని' యిదిగోనండీ. పొద్దున్న మీరు చూపించిన తర్వాత నాకూడ కొనుక్కోవాలని బుద్ధిపుట్టింది. ఆయన్నడిగితే తెచ్చిపెట్టారు' అని తన చీరెను చూపించింది. కొంతమ్మగారు ఆ చీరె అందుకుని చూస్తున్నంతసేపూ ఆవిడ ముఖంవంక పరీక్షగా చూడసాగింది.

కొంతమ్మగారి ముఖంలో ఎటువంటి భావమూ వ్యక్తంకాలేదు. చివ్వరికి అనుకోని విధంగా ముఖం మార్చేసి పెదిమలు విరిచి 'ఎందుకమ్మా. డబ్బు దండుగ' అన్నది.

కాంతమ్మ తెల్లబోయింది. కాని వెంటనే ఆవిడపయి ఎంతయినా కోపంవచ్చింది. తను ఆవిడ కొన్నటువంటి చీరె కొన్నందువల్ల అసూయవల్ల అలా అంటున్నదనుకుని 'అలా అంటున్నారేం?'

'ఏముందమ్మా. డబ్బు దండుగ కాకపోతేనూ. అది మా వారు కొనుక్కువచ్చిం తర్వాత నాకే విచారం కలిగింది అది యిచ్చేసి రమ్మని ఆడబ్బు పెట్టి యింకేమయినా చీరెలు తెమ్మన్నాను. ఆయన అలానే యిరవయి రూపాయల చొప్పున యీ రెండూ కొనుక్కువచ్చారు' అని లోపలకుపోయి రెండు చీరెలు తెచ్చి చూపించింది కొంతమ్మగారు.

కాంతమ్మకు నోటంటమాట రాలేదు. ఆచీరె ఆవిడికి డబ్బు ఖర్చు అనిపించిందా! తన తాహతుకు అది ఎంత విలువయినది అయివుండాలి ఆప్రకారం. 'పోనీ యీ డబ్బు పెట్టి రెండు చీరెలు కొనుక్కోకూడదూ!' అన్న భర్తమాటలు చెవుల్లో మారుమ్రోగాయి కొంతమ్మగారు ఆ మాట అన్న తరువాత ఆచీరె ఎంతో అమూల్యమయిన వస్తువుగా కనిపించింది కాంతమ్మకు

ఆవిడయితే ఆచీరె తిరిగి పంపించేసింది. తను తిరగ్గొడితే ఎవరు పుచ్చుకుంటారూ? అదిసరే తను ఇంటికి పోయిన తర్వాత భర్త 'కొంతమ్మగారు ఏమన్నా' దని తనను అడిగితే ఏమని సమాధానం చెప్తుంది

ఆచీరెను చూస్తుంటే దానిమీద పడి గట్టిగా ఏడవాలని పించింది కాంతమ్మకు. ★


# శ్రీమదాంధ్ర మహాభారతము
## ఉద్యోగపర్వము

కాపీలకు : ఆంధ్రగ్రంథమాల,

నెం. 7, తంబుచెట్టి వీధి, మద్రాసు